

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## నేడు వనమహోత్సవంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో జరిగే వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఉండవల్లి నివాసం నుంచి ఉదయం 10.10 గంటలకు హెలికాప్టర్‌లో 10.45కి కాకాని చేరుకుంటారు. అక్కడ మొక్కలు నాటి, స్టాళ్లను, ఎగ్జిబిషన్‌ను పరిశీలించి, ప్రజలనుద్దేశించి మాట్లాడతారు. మొత్తమ్మీద మధ్యాహ్నం 12.45 వరకు అక్కడ గడిపి, హెలికాప్టర్‌లో తిరిగి బయలుదేరి 1.15కి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# ఏఐ సిటీగా అమరావతి

- 90 రోజుల్లో సీఆర్డీయే కార్యాలయ నిర్మాణం పూర్తి
- రాజధానిలో జంగిల్ క్లియరెన్స్ వేగవంతం
- త్వరితగతిన మెట్రో రైలు పనులు
- రాజధాని నిర్మాణంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం
- హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ పునరుద్ధరణ
- సీఆర్డీయేపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు

2 లో





జీతం కోసం ఆంగ్లం..

## జీవితం కోసం తెలుగు

- మాతృభాషలో ప్రాథమిక విద్యా బోధన, అధ్యయనంతో విద్యార్థులకు విజ్ఞానం
- నేను తెలుగు వాడిని, నాది ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పుకునేలా చేస్తాం
- తెలుగు భాష పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం
- భాషను మరిచిపోతే.. జాతి కనుమరుగు
- తెలుగుభాషా దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన
- మాతృభాషకు పట్టం కట్టాలి: డిప్యూటీ సీఎం పవన్

- వివరాలు 3,4 లో..

## గోల్డ్ మెడల్‌తో మంగళగిరి ఖ్యాతి నిలబెట్టిన సాధియా

- మంత్రి నారా లోకేష్ అభినందనలు
- ప్రపంచ వేదికపై మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్ష

9 లో



మెరుగైన ఐటీ పాలసీతో..

## ప్రఖ్యాత పరిశ్రమలను రప్పిస్తాం!

- 100 బిలియన్ డాలర్ల ఎకానమీగా విశాఖ మహానగరం అభివృద్ధి
- గ్రీన్ చానల్ ద్వారా ఐటీ పరిశ్రమలకు రాయితీలు
- ఎంత ఎక్కువగా ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సాహకాలు
- ఏపీ ఐటి అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

- వివరాలు 8 లో..

## తొలి దేశీయ మంకీపాక్స్ టెస్ట్ కిట్ విడుదల గర్వకారణం



- విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో కిట్ తయారీ అభినందనీయం
- మేక్ ఇన్ ఏపీ బ్రాండ్‌కు ఈ కిట్ దోహదపడుతుంది
- మెడ్‌టెక్ జోన్ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు ప్రశంసలు
- సచివాలయంలో మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

6 లో

## కార్మికుల క్షేమం, సంక్షేమం ముఖ్యం

అదే కూటమి ప్రభుత్వ విధానం: సీఎం చంద్రబాబు

- రూ.10 లక్షల బీమాకు త్వరలో శ్రీకారం
- కార్మికుల హక్కులు పరిరక్షించాలి
- అర్థంలేని నిబంధనలతో పరిశ్రమలపై వేధింపులు ఉండకూడదు
- సేఫ్టీ విషయంలో రాజీ వద్దు
- ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్
- ఈఎస్ఐ ఆసుపత్రులకు రాష్ట్ర వాటా నిధులు విడుదల చేస్తాం
- చంద్రన్న బీమాను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- కార్మిక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

6 లో



ప్రజాకోర్టులో తీర్పు వచ్చింది..

## ఇక విశాఖ కోర్టులోనే రావాలి

- విశాఖలో మీడియాతో మంత్రి లోకేష్
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి
- తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా
- విశాఖ కోర్టుకు సొంత ఖర్చులతోనే వచ్చానన్న లోకేష్
- వైసీపీ రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములయ్యారని వ్యాఖ్య
- భూ అక్రమాలన్నీ బయటకు తీస్తామని స్పష్టీకరణ
- విశాఖను ఏఐ రాజధానిగా తీర్చిదిద్దుతామని హామీ
- స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని పునరుద్ఘాటన



- వివరాలు 7 లో..



## నిండైన ఆత్మీయత, ఆత్మాభిమానానికి ప్రతిరూపం

- హరికృష్ణకు సీఎం చంద్రబాబు నివాళి

10

## వైసీపీకి భారీ షాక్

- ఇద్దరు రాజ్యసభ ఎంపీలు గుడ్ బై
- పదవులకు, పార్టీకి మోపిదేవి, బీదా రాజీనామా
- రాజీనామా లేఖలు రాజ్యసభ ఛైర్మన్‌కు అందజేత
- టీడీపీలో చేరేందుకు సిద్ధం

14

## రూ.200 కోట్లు స్వాహా... జగన్ అండ్ కో భారీ మోసం

- జీవో లేకుండానే టూరిజం సెక్యూరిటీ అవుట్ పోస్టులు పెట్టించారు
- డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని షణ్ముఖ పవన్ కన్నీరు
- నిధులు విడుదల చేయించుకుని మళ్లించుకుని మెక్కేశారు
- జగన్, రోజా, తానేటి వనిత, మాజీ డీజీపీపై బాధితుడి ఫిర్యాదు
- తాను ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకువచ్చారని ఆవేదన
- నిధులు ఎక్కడకు వెళ్లాయి? ఎవరు తిన్నారో తేల్చాలని వినతి
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ నేతల ఎదుట గోడు

11 లో



విభజన చట్టం ప్రకారం

## విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులు

- రెండు దశల్లో చేపట్టేందుకు కేంద్రానికి నివేదికలు
- సీఆర్డీఏ భవనం నిర్మాణానికి రూ.160 కోట్లు
- తాజాగా భూములిస్తున్న వారికి సొంత గ్రామాల్లో ప్లాట్లు
- వచ్చే నెల 15 లోపు రైతులకు ఒక విడత కౌలు నిధులు
- జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో అమరావతి పనులు
- సీఆర్డీఏ అథారిటీ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి నారాయణ



4

## పాపం పండిందా?

- నటి జెత్వానీ కేసులో ఉన్నతస్థాయి దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
- ఆన్‌లైన్‌లో బాధితురాలి ఫిర్యాదు
- విచారణాధికారిగా ఏసీపీ స్రవంతి రాయ్
- అన్ని కోణాల్లో విచారిస్తామన్న విజయవాడ సీపీ
- తప్పుచేస్తే తప్పించుకోలేరు: డీజీపీ
- బాధితురాలికి న్యాయం చేస్తాం: హోంమంత్రి



13

## మెరుగైన ఐటీ పాలసీతో..

# ప్రఖ్యాత పరిశ్రమలను రప్పిస్తాం!




- 100 బిలియన్ డాలర్ల ఎకానమీగా విశాఖ మహానగరం అభివృద్ధి
- గ్రీన్ చానల్ ద్వారా ఐటీ పరిశ్రమలకు రాయితీలు
- ఎంత ఎక్కువగా ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సాహకాలు
- ఏపీ ఐటీ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం(చైతన్యరథం): త్వరలో మెరుగైన ఐటీ పాలసీని ప్రకటించి, దేశంలోనే ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్ గురువారం ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఐటీ రంగంలో ఇప్పటికే అభివృద్ధి చెందిన హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైల్లో అమలుచేస్తున్న పాలసీలను అధ్యయనం చేసి మెరుగైన ఐటీ పాలసీని తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న తమ ప్రభుత్వ లక్ష్యంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకపాత్ర పోషించబోతున్నాయని చెప్పారు. దేశంలో టాప్ -10 ఐటీ కంపెనీలతో చర్చలు జరుపుతున్నాం. త్వరలో రాష్ట్ర ప్రజానీకం ఐటీ పరిశ్రమ పెట్టుబడులపై శుభవార్త వింటారు. ఐఐటీ తరహాలో విశాఖలో ప్రపంచస్థాయి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తాం. ఏఐ హబ్‌గా కూడా విశాఖను తీర్చిదిద్దుతాం. రోబోటిక్స్, హెల్త్ కేర్, ఎడ్యుకేషన్ వంటి రంగాలతో అనుసంధానించి ఐటీని వేగవంతంగా అభివృద్ధిచేస్తాం. రాబోయే ఐదేళ్లలో విశాఖపట్నాన్ని 100 బిలియన్ డాలర్ల ఎకానమీ నగరంగా తీర్చిదిద్దుతాం. ఐటీ రంగంలో హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఏవిధంగా అభివృద్ధి చేశారో ఐటీ పరిశ్రమదారులకు తెలుసు. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పోటీపడి ఐఎస్‌బి హైటెక్ సిటీ హైదరాబాద్‌కు రప్పించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు 4.0 విజన్‌ను చూడబోతున్నాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రాన్ని నెం.1గా నిలిపిన వాళ్లం, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్



రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు తీయించబోతున్నారు. చంద్రబాబు 1995 నాటి సిఎం మాదిరిగా పనిచేస్తున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడి ఉన్నాం, విశాఖను ఐటీ క్యాపిటల్ గా అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రజాప్రభుత్వం అభివృద్ధి -సంక్షేమం రెండు కళ్లలా భావిస్తూ ముందుకు సాగుతోందని మంత్రి లోకేష్ అన్నారు.

### గత ఐదేళ్లలో ఐటీకి అష్టకష్టాలు

గత ఐదేళ్లలో ఐటీ పరిశ్రమదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత ముఖ్యమంత్రి విశాఖలో తన కోసం విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారు కానీ ఒక్క చదరపు అడుగు కూడా ఐటీ స్పేస్ అభివృద్ధి చేయలేదు. ఐటీ పరిశ్రమలకు వెళ్లే దారుల్లో వీధిలైట్లు కూడా ఏర్పాటుచేయలేదు. మెరుగైన ఐటీ పాలసీ రూపకల్పనకు పరిశ్రమ పెద్దలతో చర్చిస్తున్నాం. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఇన్సెంటివ్ బకాయిలన్నీ క్లియర్ చేస్తాం. ప్రస్తుతం పనిచేస్తున్న ఐటీ కంపెనీలు, కొత్తగా ఏర్పాటయ్యే కంపెనీలకు ఇకపై గ్రీన్ చానల్ ద్వారా ఇన్సెంటివ్స్ అందజేస్తాం. రాష్ట్రంలో కొత్తగా వచ్చే ఐటీ పరిశ్రమల్లో 80శాతం విశాఖపట్నానికే రాబోతున్నాయి. విశాఖలో ఐటీ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఆఫీస్ స్పేస్ ను అభివృద్ధి చేస్తాం. కేవలం ఐటీలో మాత్రమే కాకుండా ఫార్మా, ఎంఎస్ఎంఇ వంటి రంగాల్లో కూడా విశాఖ వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

### వలసవెళ్లిన వారిని రాష్ట్రానికి రప్పిస్తాం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ రంగంలో తెలుగువారు అధికంగా ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయిన ఐటీ నిపుణులను తిరిగి రాష్ట్రానికి రప్పిస్తాం. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ సెన్సస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నాం. విద్యారంగంలో కేజీ టు పీజీ వరకు ప్రక్షాళన చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ -100 యూనివర్సిటీల్లో ఏపీ విశ్వవిద్యాలయాలు ఉండాలన్నదే మా లక్ష్యం. కొత్తగా ఏర్పాటయ్యే ఐటీ పరిశ్రమలు యువతకు ఎన్ని ఎక్కువ ఉద్యోగాలిస్తే అంత మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తాం. ఐటీ రంగంలో ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, కమ్యూనికేషన్ అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి గిగా కనెక్టివిటీ అందుబాటులో ఉండాలన్న చంద్రబాబునాయుడు ఆదేశాలకు అనుగుణంగా కనెక్టివిటీని అభివృద్ధి చేస్తాం. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ సర్వీసులను పెంచి, ఎయిర్ కనెక్టివిటీ అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తాం. ఐటీ రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం. ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల లక్ష్యం దిశగా భారత్ ముందుకు సాగుతోంది. అందులో ఏపీ కీలకపాత్ర పోషించబోతోందని మంత్రి లోకేష్ అన్నారు.

### ఐటీలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

మెరుగైన ఇన్సెంటివ్స్ ఇవ్వడం ద్వారా ఐటీ రంగంలో మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మి ముక్కవిల్లి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ విజన్‌లో తాము కూడా భాగస్వాములమవుతామని చెప్పారు. విశాఖలో ఆఫీస్ స్పేస్ అభివృద్ధి, ఎమర్జింగ్ టెక్నాలజీపై యువతకు శిక్షణ, స్టార్టప్ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ఐటీ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఐటీ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్ మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమదారుల్లో ఇప్పుడు కొత్త ఎనర్జీ కన్పిస్తోంది, ఇదే ఒరవడి కొనసాగించాలని అన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఐటీ పరిశ్రమకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఐటీ పరిశ్రమ అభివృద్ధిపై ఎంప్లాయిమెంట్ ఏజెన్సీలు, పరిశ్రమ పెద్దలతో చర్చిస్తామని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక విశాఖ ఐటీ పరిశ్రమలో నెలకొన్న పలు సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. విశాఖ ఎంపీ మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ... విశాఖ నగరానికి ఎయిర్ కనెక్టివిటీ పెంచాలని కోరారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీ పరిశ్రమలకు సెక్యూరిటీ, ట్రాన్స్‌పోర్టు, హైస్పీడ్ ఇంటర్నెట్ వంటివి కల్పించడం ద్వారా ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయాలని విజ్ఞప్తిచేశారు.





# నిరాదరణకు గురైన బాలల కోసం 'బంగారు బాల్యం'

- బాలల హక్కుల పరిరక్షణకు సంక్షేమ కార్యక్రమాలు
- బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- సింగరాయకొండలో డిగ్రీ కళాశాల ప్రారంభం
- తల్లిదండ్రులు లేని పిల్లలు వసతిగృహాల్లో భోజనం
- బంగారు బాల్యం-బంగారు ప్రకాశానికి కృషిచేయాలి
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- ఒంగోలు రిమ్స్‌లో ప్రత్యేక వర్క్‌షాప్ ప్రారంభం




ఒంగోలు(చైతన్యరథం): బాలికల విద్యకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం ఒంగోలు రిమ్స్ ఆడిటోరియంలో బాలల హక్కులపై 'బంగారు బాల్యం' పేరుతో నిర్వహించిన ప్రత్యేక వర్క్ షాప్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నోబెల్ బహుమతి గ్రహీత, బాలల హక్కుల కార్యకర్త కైలాష్ సత్యార్థి, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల బంగారు భవిష్యత్ పైన ప్రకాశం జిల్లా 100 శాతం సాధన దిశగా అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

### నోబెల్ గ్రహీతకు ప్రత్యేక కృతజ్ఞతలు

సామాజిక మాధ్యమాల్లో వచ్చే సంఘటనలు, బాల్యం, బాలల హక్కులు, బాల్యం విలువను తెలియజేస్తూ చైతన్యం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలను సమ్మిళితం చేసి ఆ ఫలాలు నిరాదరణకు గురైన బాల బాలికలకు అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు చేస్తున్న కృషిని మనతో పంచుకోవడానికి విచ్చేసిన నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని గుర్తుచేశారు.

### పెళ్లి ఆప్షన్ కాకుండా విద్య ఆప్షన్‌కు చర్యలు

నేడు బాలికలపై అత్యాచారాలు, సమాజంలో ఆర్థిక పరిస్థితులు, తల్లిదండ్రుల పేదరికం, విద్య లేకపోవడం, పిల్లలపై నిరాదరణ, బాల్య వివాహాలు వంటి పరిస్థితుల్లో బాలికలను విద్యావంతులను చేసేందుకు ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని వివరించారు. ఎక్కడైనా ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న పిల్లలను గుర్తించి వారికి విద్యను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్ తర్వాత చాలామంది ఆడపిల్లలకు వివాహాలు చేస్తున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సింగరాయకొండలో డిగ్రీ కళాశాలను కూడా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. పెళ్లి అనే ఆప్షన్ కాకుండా విద్య అనే ఆప్షన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు.

### తల్లిదండ్రులు లేని వారి కోసం 'అనురాగం' కార్యక్రమం

అనురాగం అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చి తల్లిదండ్రులు లేని వారికి కూడా వసతిగృహాల్లో భోజన వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. సమాజంలో నిరాదరణకు గురైన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో బంగారు బాల్యం అనే పేరుతో వినూత్నంగా ప్రారంభించిన బంగారు బాల్యం కార్యక్రమాన్ని గ్రామస్థాయి కమిటీలు నిబద్ధత, అంకిత భావంతో పనిచేసి ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లాను బంగారు బాల్యం, బంగారు ప్రకాశం అనే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు.

### తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు

అంతకుముందు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. మాతృభాష అమృతరాశి, ఆత్మగౌరవానికి ప్రతిరూపం. స్పష్టమైన భావ వ్యక్తీకరణ, మానసిక వికాసం మాతృభాషతోనే సాధ్యం. మాతృభాష మనకు కీర్తి ప్రతిష్ఠలు, ప్రతిభలు తెచ్చిపెడుతుంది. మాతృమూర్తిని గౌరవిద్దాం, మాతృభాషను ప్రోత్సహిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ పీడీ మాధురి, చీరాలాల ఐక్యశ్రేయం ఉప సంచాలకులు దేవకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఏఎన్ఎమ్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణను విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవితమ్మ గురువారం కలిశారు. సత్యసాయి జిల్లాలోని మున్సిపాలిటీలు, పెనుకొండ నియోజక వర్గంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులపై మంత్రి నారాయణతో సవిత చర్చించారు.

# పాపం పండిందా?



- నటి జెత్వానీ కేసులో ఉన్నతస్థాయి దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు
- ఆన్‌లైన్‌లో బాధితురాలి ఫిర్యాదు
- విచారణాధికారిగా ఏసీపీ స్రవంతి రాయ్
- అన్ని కోణాల్లో విచారిస్తామన్న విజయవాడ సీపీ
- తప్పుచేస్తే తప్పించుకోలేరు: డీజీపీ
- బాధితురాలికి న్యాయం చేస్తాం: హోంమంత్రి అనిత

అమరావతి(చైతన్యరథం): [illegible]



కుక్కల విద్యాసాగర్

[illegible]

**దర్యాప్తులో తేలుతుంది: సీపీ**

[illegible]

**తప్పు చేసిన వాళ్లెవరూ తప్పించుకోలేరు: డీజీపీ**

[illegible]

**ఎవరినీ వదిలిపెట్టం: హోంమంత్రి అనిత**

[illegible]

**ఇంత దుర్మార్గమా..**

[illegible]



స్రవంతి రాయ్

[illegible]

**అంత రహస్యం ఎందుకు..**

[illegible]

## అన్ని స్థాయిల్లో చర్చించాకే బీజేపీలో చేరికలు

**- పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి**



గుంటూరు: [illegible]

[illegible]

# మా కుటుంబంపై అవాస్తవాల ప్రచారం బాధాకరం

- యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనపైనా వివాదమేనా?
- మీడియాలో వచ్చిన వార్తలపై ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఖండన



చిలకలూరిపేట (చైతన్యరథం): యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనపై వివాదం చేయడం, ఇంత దుమారం, తప్పుడు ప్రచారం జరగడం బాధాకరమని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. [illegible]



# త్వరలోనే అర్హులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు

- గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): [illegible]

# వీరేశలింగం ఆశయాలు నెరవేరుద్దాం

- టౌన్ హాలుకు పూర్వవైభవం తెస్తాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): [illegible]



[illegible]

# నందమూరి హరికృష్ణ సేవలు చిరస్మరణీయం

- టీడీపీ నేతల ఘన నివాళి
- మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో హరికృష్ణ వర్ధంతి

మంగళగిరి (చైతన్యరథం): [illegible]





[illegible]

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో...**

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో [illegible]

### హరికృష్ణతో మా కుటుంబానికి ప్రత్యేక అనుబంధం

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం): [illegible]



# ఏపీలో ఒక రోజు ముందే సామాజిక పెన్షన్ల పండుగ

- సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31 నాడే పంపిణీ
- సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం
- ఆగస్టు 31న పెన్షన్లు తీసుకోని వారికి సెప్టెంబర్ 2న ఇచ్చేందుకు ఏర్పాట్లు

